ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని వైసిపి కొవ్వూరు నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎంఎల్ఎ తలారి వెంకట్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని అన్నదేవరపేట, గజ్జరం గ్రామాల్లో ఆయన పర్యటించారు. రాసులపై ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని ఆరోపించారు. ఎక్కువ ధాన్యాన్ని పండించడం రైతు చేసిన నేరమా? అని ప్రశ్నించారు. వైసిపి పాలనలో ఆర్‌బికెల ద్వారా ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. ఈ పర్యటనలో ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, నాయకులు కొలిశెట్టి నాగేశ్వరరావు, కాకర్ల వెంకటేశ్వరరావు, పోసిన శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు.

ఎర్రజెండా రెపరెపలు

జిల్లాలోని పలు ప్రాంతాల్లో మే డే సందర్భంగా ఎర్రజెండా రెపరెపలాడింది. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మే డే స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం, సిఐటియు, ఇతర కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

:: ప్రజాశక్తి - యంత్రాంగం ::

- కార్మిక హక్కులను రక్షించుకుందాం
-మే 20న జరిగే సమ్మెలో పాల్గొనాలని నాయకుల పిలుపు

రాజమహేంద్రవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులు

రాజమహేంద్రవరం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులకు రక్షణ లేకుండా పోయిందని, 8 గంటల పని విధానాన్ని కాపాడుకోవడమే నేటి మేడే కర్తవ్యమని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ అన్నారు. కార్మిక హక్కుల దినోత్సవం మేడేని జిల్లాలోని పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యాలయం సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్ ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ 139వ మేడేను కార్మిక వర్గం దేశవ్యాప్తంగా దీక్షా దినంగా జరుపుకుంటున్నదని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్‌లుగా మార్చిందని గుర్తు చేశారు. 139 ఏళ్ల కిందట పని గంటల కోసం కార్మిక వర్గం సాగించిన పోరాటం, వారు చేసిన బలిదానాలు, త్యాగాలను అపహాస్యం చేసే రీతిలో మోడీ ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని అరుణ్ అన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆధ్వర్యంలో, రైతు సంఘాల మద్దతుతో సమ్మె జరగనుందని తూర్పుగోదావరి జిల్లాలోని యావత్ కార్మిక వర్గం, రైతాంగం ఈ సమ్మెలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. పేపర్ మిల్లు, హార్లిక్స్, కోకో కోలా, ఈనో, ఒఎన్‌జిసి, సర్వారాయ షుగర్స్, జివికె, మున్సిపల్ వర్కర్స్, ప్రయివేట్ హాస్పెటల్స్, హెచ్‌పిసిఎల్, బ్లూ క్రాఫ్ట్, ఐఎల్‌టిడి, ఆర్‌టిసి, రైల్వే, ఆటో స్టాండ్‌లు, బిల్డింగ్ కార్మికుల కేంద్రాలు సెంటర్లలో సిఐటియు జెండాలను నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ఎస్.మూర్తి, కెఎస్‌వి.రామచంద్రరావు, పూర్ణిమరాజు, కె.రామకృష్ణ, తులసి, బేబీరాణి, సుబ్రహ్మణ్యం, వెంకటలక్ష్మి, అన్నామని, మాచారావు, నాగమణి,, సిహెచ్. రమేష్, తాతరావు, రవి, సాగర్, రాంబాబు, శ్రీను, రాజేష్, భాస్కర్, సుధ, నగర నేతలు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యాలయం వద్ద యుటిఎఫ్ పతాకాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ఆర్.అరుణకుమారి పతాకాన్ని ఆవిష్కరించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడానికి కార్మికులంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. మే 20 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులు పాలకవర్గాలచే కాలరాయబడుతున్నాయని అన్నారు. హక్కుల పరిరక్షణ కోసం మేడే స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు విజయ్‌గౌరీ, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జె.రూపస్‌రావు, జిల్లా కార్యదర్శి ఇ.శ్రీమణి, కె.రమేష్‌బాబు, ఎం.శ్రీనివాస్, సిహెచ్.దయానిధి, ఎన్.రవిబాబు, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాజమహేంద్రవరంలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ వద్ద మేడే జెండాను యూనియన్ అధ్యక్షులు ఎన్ రాజేష్ ఆవిష్కరించారు. ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎవి.రమణ మాట్లాడారు. ఐదు బల్ల మార్కెట్, ఆర్యాపురం హెచ్‌పి గ్యాస్ కంపెనీ, హమాలీ వర్కర్స్ యూనియన్, తదితర ప్రాంతాల్లో మేడే దినోత్సవాన్ని నిర్వహించారు. అలాగే ఎపిఇఇ యూనియన్-1104 కార్యాలయం వద్ద మేడే సందర్భంగా యూనియన్ రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరీ మద్దేరి శ్రీనివాసు యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం డి-5 సెక్షన్ వద్ద బ్రాంచ్ అధ్యక్షులు జిఎన్‌వి.సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రాంతీయ కార్యదర్శి వివిఎస్. నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం రూరల్ డివిజన్ కార్యదర్శి బల్జి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షులు గండి రమేష్ అధ్యక్షతన యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. అలాగే రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. శానటరీ వర్కర్స్ ఆధ్వర్యంలో రవణమ్మ, పార్సిల్ కార్యాలయం వద్ద శ్రీనివాస్ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే యూనియన్ కార్యదర్శి బి.పూర్ణిమరాజు, చినతల్లి, భాస్కర్, దేవి పాల్గొన్నారు. **కొవ్వూరు** మండలంలోని పలు ప్రాంతాల్లో మేడే కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. విజ్జేశ్వరంలో విజయ దుర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే జెండాను ఆవిష్కరించారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కోమ్మన రాముడు, మారెళ్ళ శ్రీను, కార్మికులు పాల్గొన్నారు. వాడపల్లిలో శ్రీకృష్ణ చైతన్య తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు వీర త్రిమూర్తులు, అయినవిల్లి డేవిడ్ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరించారు. శ్రీనివాసపురంలో వినాయక కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యం లో వల్లేపు రాంబాబు, పోతురాజు జెండా ఆవిష్కరించారు. కోరమండల్ రైల్వే స్లీపర్ కంపెనీ వద్ద యూనియన్ జనరల్ సెక్రెటరీ బీరా రవి, టి.పాపారాయుడు జెండావిష్కరణ చేశారు. పుంతలో ముసలమ్మ గుడి వద్ద సాయి గణేష్ పెయింటర్ యూనియన్ ఆధ్వర్యంలో గోసాల శ్రీను, సిద్దిరెడ్డి బాపరాజు జెండాను ఆవిష్కరించారు. మార్కెట్లో బజార్ జట్టు వర్కర్స్ యూనియన్ నాయకులు మంచిలి వీరబాబు, కరిమింజి కనకారావు జండావిష్కరణ చేశారు. బుద్ధుని విగ్రహం వద్ద హమాలీ కార్మికులు ఆధ్వర్యంలో సాజి పల్లి పెంటయ్య జండా ఆవిష్కరణ చేశారు. చైతన్య తాపీ వర్కర్స్ కార్యాలయం వద్ద యూనియన్ అధ్యక్షులు మైగాపుల నాగేశ్వరరావు జెండావిష్కరణ చేశారు. బస్టాండ్ గ్యారేజ్ వద్ద జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర్‌బాబు జెండాను ఆవిష్కరించారు. అల్లూరి విగ్రహం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు మద్దుకూరి దొరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా జడ్జ్ ఎం.అనురాధ పాల్గొని నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు అమలు తీరుపై వివరించారు. ఈ సందర్భంగా తమకు ఆరేళ్లుగా పథకాలు అమలు కావడం లేదని, ప్రభుత్వాలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చట్టాన్ని, కార్మికుల నిధుల్ని సక్రమంగా ఖర్చు చేయడం లేదని కార్మికులు న్యాయమూర్తికి వివరించారు. **చాగల్లు** స్థానిక మెయిన్ బజార్లో మే డే సందర్భంగా సిపిఎం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి కామిశెట్టి కనకదుర్గారావు మాట్లాడారు.కార్మికులు పోరాడి సాధించిన చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక హక్కులను హరిస్తుందని అన్నారు. అలాగే బిల్డింగ్ వర్కర్స్ కార్యాలయం వద్ద యూనియన్ ప్రెసిడెంట్ తంగేళ్ల కొండయ్య, రైతు సంఘం నాయకులు గారపాటి సుబ్బారావు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ కార్యదర్శి ఎస్‌కె ఆదం, రైతు నాయకులు సంకటాల బుద్ధుడు, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు తాళ్లూరు మూర్తికిరణ్, శెట్టి సత్యనారాయణ, వాసంశెట్టి ఆంజనేయులు, ఆశ యూనియన్ అధ్యక్షులు కె.పోచమ్మ, అంగన్‌వాడీ కార్మికులు, పాల్గొన్నారు. మెయిన్ బజార్లో సిఐటియు నాయకులు గండి కృష్ణ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించారు. **దేవరపల్లి** మండలంలోని 22 ప్రాంతాల్లో సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఎగురవేశారు. పలు కార్యక్రమాల్లో సిఐటియు మండల కార్యదర్శిశ ఎన్.భగత్ పాల్గొని మాట్లాడారు. 8 గంటల పని విధానం, కార్మిక చట్టాలను కాపాడుకోవడమే నేడు కార్మికుల ప్రధాన కర్తవ్యమని అన్నారు. దేవరపల్లిలో సిఐటియు జెండాను మండల గౌరవ అధ్యక్షులు టిపి.లక్ష్మీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.వెంకటలక్ష్మి, రైతు సంఘం నాయకులు ఉండవల కృష్ణారావు, పిన్నమనేని సత్యనారాయణ, ఆచంట సుభాష్‌చంద్రబోస్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.రత్నాజీ, గ్యాస్ యూనియన్ నాయకులు మద్రి రమేష్, భవన నిర్మాణ సంఘం నాయకులు శ్రీనివాసరావు, గేలం సత్యనారాయణ, టాక్సీ యూనియన్ నాయకులు రాజు, ఆటో యూనియన్ నాయకులు జగతి రామకృష్ణ లారీ యూనియన్ నాయకులు రాంబాబు, శుభోదయ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్, టాక్సీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. **నల్లజర్ల** మండలంలోని దూబచర్ల, చోడవరం, పోతవరం గ్రామాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం పోతవరంలో బొంగు వీరభద్రం, సింగవరపు భాస్కరరావు, చోడవరంలో నిమ్మకాయల శేషారావు, దూబచర్లలో వీరంకి నాగు, తెలికిచర్లలో తెలకరెడ్డి శేషారావు, ఆవపాడులో దుర్గారావు, గుండెపల్లిలో చిక్కం రాంబాబు, మారెళ్లమూడిలో కె.సుబ్రహ్మణ్యం, నభీపేటలో ఎల్.మణివెంకటేశ్వరావు, పుల్లలపాడులో ధర్మరాజు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో వివిధ ప్రజా సంఘాల నాయకులు జయమ్మ, పెనుమాక కృష్ణారావు, రాగోలు శ్రీను, శ్రీరామ శ్రీనివాసరావు, పెసరగంటి త్రిమూర్తులు, ముద్దన రామలింగేశ్వరావు, మానూరి పండు తదితరులు పాల్గొన్నారు. **గోపాలపురం** మండలంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎఎంసి ఆవరణలోని సివిల్ సప్లై గోడౌన్స్, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, భవన నిర్మాణ కార్మికులు, స్కీం వర్కర్లు, హమాలీలు, సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీనివాస్, మహేష్, అంగన్‌వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు రామలక్ష్మి, ఆశ వర్కర్లు యూనియన్ మండల అధ్యక్షురాలు మేరీ, నాయకులు తులసి, మదర్ థెరిస్సా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాంబాబు, పండు, హమాలీల మేస్త్రి, సిరికొండ వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు. **తాళ్లపూడి** మండలంలోని పలు గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక గ్రామ పంచాయతీ ఎదురుగా భవన నిర్మాణ కార్మికుల సంఘం, ఆశ కార్యకర్తల సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జిల్లా నాయకులు జయకర్ పాల్గొని మాట్లాడారు. మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరరావు ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈశ్వర యేసు భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన మే డే వేడుకల్లో సంఘం అధ్యక్షులు మైగాపుల ఆంజనేయులు ఎర్రజెండాను ఎగరవేశారు. వేగేశ్వరపురం గ్రామంలో కార్మిక సంఘం అధ్యక్షులు జన్నేపల్లి నాగరాజు ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆయా సంఘాలకు చెందిన నాయకులు డి.గోపాలరావు, యు.కేదారేశ్వరరావు, జిల్లా నాయకులు వి.నరసింహమూర్తి, డి.సత్యనారాయణ, బి.శ్రీను, ఇతర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. **అనపర్తి** స్థానిక ఐఎల్‌టిడి గేటు వద్ద జరిగిన మేడే వేడుకలో వాసంశెట్టి సూర్యనారాయణ కార్మిక జెండాను ఆవిష్కరించారు. మేడే విశిష్టతపై అధ్యక్షులు కొట్టు సూర్యనారాయణ, కార్యదర్శి రవ్వా సామ్యూల్‌రాజు, సత్తి గంగిరెడ్డి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాజకుమారి, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు అన్నపూర్ణ మాట్లాడారు. అనంతరం ఐఎల్‌టిడి గేటు నుంచి దేవీచౌక్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అలాగే బలభద్రపురం. కాపవరం, చిన్నద్వారపూడి, ద్వారపూడి గ్రామాల్లో మేడే జెండాలను ఆవిష్కరించారు. **ఉండ్రాజవరం** మండలంలోని పలు ప్రాంతాల్లో మేడే వేడుకను ఘనంగా నిర్వహించారు. ఉండ్రాజవరంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, తాడిపర్రులో కొబ్బరి వలుపు కార్మికులు, మోర్తలో సిఐటియు నాయకులు మే డే వేడుకలను నిర్వహించారు. తాడిపర్రులో శ్రీ సిద్ధి వినాయక భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కార్మికులకు మాజీ ఎం బూరుగుపల్లి శేషారావు బీమా కార్డులు పంపిణీ చేశారు. ఉండ్రాజవరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మాచినేని మధుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బూరుగుపల్లి సుబ్బారావు, గన్నమని వెంకట సుబ్బారావు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. **సీతానగరం** స్థానిక పిహెచ్‌సి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు మేడే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు ఎం.కుమారి, ఎ.సాయి, కె.రాణి, డి.మేరీ, ఎస్.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **రాజానగరం** స్థానిక సాయిబాబా గుడి సమీపంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఐకెఎంఎస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు జనుపల్లి సత్తిబాబు, సూర్యారావు పేటలో న్యూడె మోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు. అనంతరం సూర్యారావు పేట వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎవి.రమణ, పి.వెంకటనాయుడు, మరుకుర్తి యేసు, ఆర్.తిరుపతిరావు, పి.సోమన్న, పాపన్న, మేకల లక్ష్మీపతిరావు, రాజు, గంటా బాలరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న టిఎస్.ప్రకాష్

యుటిఎఫ్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న అరుణకుమారి

ఎపిఇఇ యూనియన్ 1104 కార్యాలయం వద్ద మేడే వేడుక

దేవరపల్లిలో జెండా ఆవిష్కరణలో ప్రజాసంఘాల నాయకులు

నల్లజర్లలో జెండాను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

రాజమహేంద్రవరంలో సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుక

అనపర్తి ఐఎల్‌టిడి వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న సూర్యనారాయణ

కొవ్వూరులో జరిగిన సభలో మాట్లాడుతున్న న్యాయమూర్తి అనురాధ

చాగల్లులో జెండా ఆవిష్కరణలో నినదిస్తున్న కార్మికులు

గోపాలపురంలో జెండాను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

తాళ్లపూడిలో జెండాను ఆవిష్కరిస్తున్న పరమేశ్వరరావు

ఉండ్రాజవరంలో జరిగిన సభలో మాట్లాడుతున్న నాయకులు

కోకో కోలా కంపెనీ వద్ద మాట్లాడుతున్న అరుణ్

ఒఎన్‌జిసి వద్ద మేడే వేడుకలో నినదిస్తున్న ఉద్యోగులు

హార్లిక్స్ ఫ్యాక్టరీ వద్ద మేడే వేడుకల్లో యూనియన్ నాయకులు

ఎపి పేపర్ మిల్లు వద్ద మేడే వేడుకల్లో యూనియన్ నాయకులు

సీతానగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలు

కార్టూ'నిజం'



పిఎం పర్యటనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాష్ట్ర రాజధాని అమరావతిలో శుక్రవారం పర్యటించనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభను ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో జయప్రదం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాకి చెందిన ప్రజలు, వివిధ పథకాల ప్రయోజనం పొందిన లబ్ధిదారులు ప్రధాని కార్యక్రమానికి వెళ్తున్న నేపథ్యంలో రవాణా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలు, లబ్దిదారులు తరలి వెళుతున్న బస్సుల్లో మంచి నీరు, మజ్జిగ పాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఇతర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వేసవి నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, బస్సుల గమనాన్ని ట్రాక్ చేయాలని చెప్పారు. శ్రీకాకుళం నుంచి వస్తున్న వారికి రాజమహేంద్రవరంలో తగిన తాత్కాలిక వసతులు, సహకారం అందించాలని చెప్పారు. ప్రధాని కార్యక్రమానికి హాజరై తిరిగి వచ్చేవరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకొని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, డ్వామా పీడీ ఎం.నాగమల్లేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ ఎన్‌వివిఎస్.మూర్తి, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి ఎల్.అప్పలకొండ, డిఎల్‌డిఒ పి.వీణాదేవి, ఎ.స్వీవారెడ్డి, ఆర్‌టిఒ ఆర్. సురేష్, డిపిఆర్‌ఒ బాలకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపి నిజాలు బయటపెట్టాలని గ్రేటర్ రాజమండ్రి క్రిస్టియన్ అసోసియేషన్ కన్వీనర్ గుళ్ల మార్టిన్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రేటర్ రాజమండ్రి క్రిస్టియన్ అసోసియేషన్ క్రైస్తవ హక్కులు పరిరక్షణ, దాడులు అరికట్టేందుకు ఏర్పడిన సంస్థ అని వివరించారు. ఈ సంస్థ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా స్వచ్ఛందంగా క్రైస్తవుల హక్కుల పరిరక్షణకు పోరాడుతుందని అన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలో ముఖ్యంగా తూర్పుగోదావరి జిల్లాలో క్రైస్తవులపై ఎక్కువగా దాడులు జరుగుతున్నాయని అన్నారు. గత వారంలో సామర్ల కోటలో ఒక చర్చి వద్ద మతోన్మాదులు వెళ్లి భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. గత నెలలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయని, క్రైస్తవ లోకం దీనిని హత్యగా భావిస్తుందని తెలిపారు. ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి నిజ నిజాలు వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపి హర్షకుమార్ మే 24న తలపెట్టిన చలో రాజమండ్రి కార్యక్రమానికి తమ అసోసియేషన్ మద్దతు ఇస్తుందన్నారు. అసోసియేషన్ కో - కన్వీనర్ పాస్టర్ ఆర్థర్‌ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం క్రైస్తవ సంస్థలను సువార్తికులను ఆటంకవించే విధంగా దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ దాడులను అరికట్టాలని కోరారు. రిటైర్డ్ సిఐ ఖండవల్లి సాల్మన్ రాజు మాట్లాడుతూ అసోసియేషన్‌లో అన్ని క్రైస్తవ సంఘాలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు జి.సుధాకర్, ప్రవీణ్, చిట్టిబాబు, జిడివి.ప్రసాదరావు పాల్గొన్నారు.

పెన్షన్‌ను పంపిణీ చేసిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణంలోని వరద గోపాల స్వామి ఆలయం సమీపంలో పెన్షన్ దారులకు ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పెన్షన్‌ను పంపిణీ చేశారు. తొలుత గోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన అనంతరం పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, కూటమి పార్టీల నాయకులు కంటమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్‌కుమార్, దాయన రామకృష్ణ, మద్దిపట్ల సురేష్, కాకర్ల సత్యేంద్ర, వేమగిరి వెంకట్రావు, సత్తిబాబు, గంగుమళ్ల స్వామి పాల్గొన్నారు.

పింఛన్‌ను అందిస్తున్న ఎంఎల్ఎ ముప్పిడి

అమరావతికి తరలిరావాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - సీతానగరం

రాష్ట్ర రాజధాని అమరావతిలో శుక్రవారం నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజా రాజధాని అమరావతి శంకుస్థాపన కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేరాలు ఘోరాలు

ట్రాక్టర్ పైనుంచి పడి జట్టు కార్మికుడు మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ట్రాక్టర్ పై వెళ్తూ జారి పడి జట్టు కూలీ కార్మికుడు మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని పదో మైలు రాయి సెంటర్ నుండి నక్కా వారి పేటకు గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ పై జట్టుకూలీగా పని చెస్తున్న కార్మికుడు కొప్పిశెట్టి శ్రీనివాస్ (49) గురువారం ప్రమాద వశాత్తు జారిపడ్డాడు. అతనిని హుటాహుటిన అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతుడు చింతల మెరక గ్రామస్తుడు. మృతునికి భార్య ఈశ్వరి ఇద్దరు కుమారులు. వీరు శ్రీనివాస్ సంపాదన పైనే అధారపడి జీవిస్తున్నారు.ఈ ఘటనపై ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ భీమరాజు

చోరీ కేసుల్లో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - మామిడికుదురు

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలో పలు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని పి గన్నవరం సీఐ రుద్రరాజు భీమరాజు తెలిపారు నగరం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గెద్దాడ హైవే రోడ్డులో గురువారం ఆలమూరు మండలం కంద్రిగ పేట కు చెందిన వాసం సెట్టి వీరబాబు, గువ్వల చంద్రశేఖర్, పెదపల్లకు చెందిన కుడుపూడి నాగరాజు అను వ్యక్తులు రెండు మోటార్ సైకిల్ పై నరసాపురం వెళుతుండగా నగరం ఎస్సై వారి సిబ్బంది కలిసి అనుమానంపై అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. వారు గతంలో నగరం, తాడేపల్లి గూడెం రూరల్, తడికలపూడి, ద్వారకాతిరుమల, దేవరపల్లి, దెందులూరు, పెరవలి, జంగారెడ్డి గూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో స్నాచింగ్ నేరాలలో పాల్గొన్నారు. వీరితోపాటు గుత్తుల సుభాష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నారని, వీరు స్నాచింగ్ నేరాలతో పాటు మోటార్ సైకిల్ దొంగతనాలు కూడా చేశారని అన్నారు వీరి వద్ద నుంచి ఒక మోటార్ సైకిల్ వివిధ నేరాలలో దొంగిలించిన సుమారు 133 గ్రాముల బంగారం వస్తువులను నరసాపురం విక్రయించుటకు వెళుతుండగా మార్గమధ్యలో పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి వస్తువులను రికవరీ చేశామని తెలిపారు. వాటి విలువ సుమారు రూ.12.50 లక్షలు ఉంటుందని పేర్కొన్నారు పరారీలో ఉన్న నిందితుడను త్వరలో పట్టుకుంటామన్నారు. కొత్తపేట డిఎస్పి ఎస్.మురళీమోహన్ పర్యవేక్షణలో నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిఐ ఆర్.భీమరాజు, సిఐ గజేంద్ర కుమార్, ఎస్ఐ చైతన్య కుమార్, ఎస్ఐ పరదేశి, కానిస్టేబుల్స్ కష్ణ సాయి, శ్రీను, దుర్గాప్రసాద్, అర్జునరావు, సుధాకర్, బ్లేస్సన్‌లను ఎస్ పి అభినందించారు

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - గోపాలపురం

బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ గురువారం తెలిపారు. మండలంలోని బీమోలు గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలిక గత నెల 30వ తేదీ సాయంత్రం తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిందన్నారు. ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆచూకీ తెలిసినవారు 944079665, 9493007753 నెంబర్లకు సమాచారం అవ్వాలని కోరారు.

నిందితుని ఇంటిపై మృతుని బంధువుల దాడి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ మండలం అచ్చుతాపురంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. చిన్న అంబేద్కర్ వీధిలో గత కొన్ని రోజుల క్రితం ఇంటి స్థలం విషయంలో ఏర్పడిన వివాదంలో కుక్కల నాని అనే వ్యక్తిని పేంటీ జాజి అనే వ్యక్తి కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం విదితమే. కుక్కల నాని కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. దీంతో మతుని బంధువులు నిందితుడు పేంటీ జాజి ఇంటిపై దాడి చేసి ఇంటిలో ఫర్నిచర్ ధ్వంసం చేశారు. పేంటీ జాజిని కాలనీ నుంచి వెళ్లగొట్టే వరకూ మృతదేహాన్ని తీసుకు వెళ్ళమని బంధువులు స్థానికులు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేయగా పోలీసులు, మృతుని బంధువుల మధ్య ఘర్షణ వాతావరణ కూడా చోటు చేసుకుంది.

విద్యుత్ షాక్‌తో కార్మికుని మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

రొయ్యల చెరువులో నీరును బయటకు తోడే క్రమంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌తో ఒక యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..విజయనగరం జిల్లా ధర్మలక్ష్మీపురం మండలం దంగులగూడ గ్రామానికి చెందిన బిడ్డిక ప్రశాంత్ 2 నెలల క్రితం మండలంలోని వెంకటాయ పాలెం గ్రామ శివారులో ఉన్న వెంకటేశ్వర ఆక్వా రొయ్యల చెరువులో పనిచేసేందుకు వచ్చాడు. గురువారం మధ్యాహ్నం సమయంలో చెరువులో ఉన్న పాత నీటిను మోటారు ద్వారా బయటకు తోడే క్రమంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో పక్కనే ఉన్న తోటి కూలీలు అతనిని హుటాహుటిన గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించగా అప్పటికే ఆ యువకుడు మృతి చెందినట్లు నిర్ధారించారు. దీనిపై కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వారు బయలుదేరి వస్తున్నట్లు తెలిపారు. తండ్రి లేకపోవడంతో తన అక్కను, తల్లిని పోషించే క్రమంలో సుమారు 500 కిలోమీటర్లు అనేక జిల్లాలు దాటి జీవనోపాధి నిమిత్తం వచ్చి ఈ రీతిలో మృతి చెందడం పలువురిని ఆవేదనకు గురి చేసింది.కార్మికుల దినోత్సవం రోజున ఓ కార్మికుడు మృతి చెందడం బాధాకరమని పలువురు విచార వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నీట్ పరీక్షను సమన్వయంతో నిర్వహించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

నీట్ -2025 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడుతో కలిసి పరీక్ష కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎటువంటి ఆటంకం లేకుండా నీట్ -2025 ఎంట్రెన్స్ టెస్టు నిర్వహించాల్సి ఉందన్నారు. మే 4వ తేదీన ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ముందుగా పరీక్షా కేంద్రంలోకి రావాలని కోరారు. అందుకు అనుగుణంగా వివిధ శాఖలకు కేటాయించిన విధులకు అనుగుణంగా ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 8 కేంద్రాల్లో 2,760 మంది

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

అభ్యర్థులు నీట్ పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలు రవాణా చేసే సమయంలో తగిన బందోబస్త్ నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద శానిటరీ, విద్యుత్ సరఫరా, మెడికల్ క్యాంపు, ఫ్రిస్కింగ్ ఏర్పాట్లు కోసం తగిన సిబ్బందిని నియమించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలయ్యే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని , అందుకు అనుగుణంగా పోలీసు అధికారులతో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. నీట్ పరీక్షలు నిర్వహించే పరీక్ష కేంద్రాల వద్ద మే నెల మూడు, నాలుగు తేదీల్లో ఇంటర్నెట్, జిరాక్స్ షాపులు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని బస్ స్టేషన్ల నుంచి సంబంధిత పరీక్షా కేంద్రాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద వీల్ చైర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ కేంద్రీయ విద్యాలయ జి.విజయలక్ష్మి, అదనపు ఎస్‌పి సుబ్బరాజు, ఇతర డివిజన్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కుల గణన నిర్ణయం పట్ల హర్షం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

2021 జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని అంబేద్కర్ సేవా కేంద్రం (ఆస్క్) వ్యవస్థాపక అధ్యక్షులు గుబ్బల రాంబాబు అన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్క్ ఆధ్వర్యంలో గత ఐదేళ్లుగా అంబేద్కర్ భావ జాల వ్యాప్తి, అందరికీ చదువు, అభివృద్ధి, దేశం కోసం పని చేయడం వంటి అంశాలపై విస్తృతంగా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న ఇంకా చాలా వర్గాలకు సామాజిక న్యాయం అందని ద్రాక్షగానే మిగిలిందన్నారు. దేశంలో 6,154 కులాలు ఇంకా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా ప్రాతినిధ్యం దక్కలేదన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్వర్ణాంధ్ర రాంబాబు

కల్పించాలన్న అంబేద్కర్ ఆశయం నెరవేరడానికి చాలాకాలంగా పోరాటాలు, సామాజిక ఉద్యమాలు జరుగుతున్నాయని తెలిపారు. నేడు ఆ ఉద్యమాలు ఫలించి కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయాలని నిర్ణయం తీసుకోవడాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. బామ్ సెఫ్, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ సంక్షేమ సంఘాలు కుల గణన చేయాలని పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. ఈ విషయంలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అభినందించాలని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే కుల గణన ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం శాస్త్రీయమైన పద్ధతిలో నిర్మాణాత్మకంగా ఈ కుల గణన చేస్తే ప్రాతినిధ్యం దక్కని అన్ని వర్గాలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం సమాన అవకాశాలు దక్కుతాయని ఆకాంక్షించారు. పూలే సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు నయనాల కృష్ణారావు మాట్లాడుతూ కులగణనపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకున్న తామంతా హర్షం వ్యక్తం చేస్తున్నామని, అయితే ప్రయివేటు రంగ సంస్థల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేసినప్పుడే సరైన ఫలితాలు వస్తాయన్నారు. ఈ సమావేశంలో అస్క్ ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం, కొవ్వూరు

కార్మికులు, కర్షకులు చట్టాలపై అవగాహన చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌ఛార్జ్ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ బి.పద్మ అన్నారు. గురువారం మేడే సందర్భంగా స్థానిక విక్రమ హాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్మిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం చేయబడ్డ చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన చేసుకోవాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారా కార్మికులకు కల్పించబడిన హక్కుల గురించి వివరించారు. అసంఘటిత కార్మికుల కోసం నల్సా వారి న్యాయ సేవల పథకంపైనా అవగాహన కల్పించారు. కార్మికులకు ఎలాంటి న్యాయ సమస్య ఎదురైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని కోరారు. ఈ సదస్సులో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎస్‌కె.జబీనా, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ టిఎస్.కార్తీక్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు, కార్మిక శాఖ అధికారులు, గోదావరి

రాజమహేంద్రవరంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి పద్మ

ఎలెక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ సభ్యులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే జాతీయ లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ, కార్మిక శాఖ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య తాపీ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 9వ అదనపు జిల్లా జడ్జ్ ఎం.అనురాధ మాట్లాడుతూ కార్మికులకు చట్టం ద్వారా కొన్ని హక్కులను కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధికారి సులోచన, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందరబాబు, మద్దుకూరి దొరయ్య, మైగాపులు నాగేశ్వరరావు, న్యాయవాదులు, పాల్గొన్నారు.

ఘనంగా ఎంఎల్‌ఎ బత్తుల సతీమణి పుట్టిన రోజు

ప్రజాశక్తి - సీతానగరం

రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి పుట్టినరోజు వేడుకను ఘనంగా జరిగింది. మండలానికి చెందిన పలువురు యువకులు రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ వద్ద 200 మందికి అన్నదానం చేశారు. సీతానగరం గీతాబాలాజీ సినిమా థియేటర్ వద్ద మజ్జిగను పంపిణీ చేశారు. అనంతరం జనసేన పార్టీ కార్యకర్తలు కేక్ కటింగ్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పరిమి దేవిసిద్ధార్ధ, పిండి వివేకానంద, కర్రి సూర్యసుధాకర్, యెరుబండి కేశవరావు, గుర్రాల

భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న యువకులు

రాంబాబు, బొల్లంపల్లి హరిబాబు, చిట్టాల సుధా రెడ్డి, సుబ్రమణ్యం, మట్ట వెంకటేశ్వరావు, కొనే శ్రీను పాల్గొన్నారు.

91.43 శాతం పెన్షన్ల పంపిణీ: కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లావ్యాప్తంగా 91.43 శాతం పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. గురువారం ఉదయం స్థానిక హుకుంపేట గ్రామ పంచాయతీ కాపుల పేటలో ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ అత్యంత పకడ్బందీగా ఇంటి వద్దనే అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నెలా ఒకటవ తేదీన పెన్షన్ పంపిణీ చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు తగిన విధంగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. జిల్లాలో 2,34,576 మందికి గానూ మధ్యాహ్నం వరకు 2,14,463 మందికి పింఛన్‌ను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఎంఎల్‌ఎ గోరంట్ల విరాళం

ప్రజాశక్తి - కడియం

మండలంలోని కడియపు లంక గ్రామంలో ఉన్న శ్రీపల్లాలమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి రూ.1 లక్ష విరాళాన్ని అందజేశారు. గురువారం మాజీ ఎంపిపి మార్గాని సత్యనారాయణ, ఎంపిపి వెలుగుబంటి సత్యప్రసాద్, అలయ కమిటీ సభ్యులతో కలిసి ఎంఎల్ఎ బుచ్చయ్యచౌదరికి వివరించారు. దీంతో ఆయన రూ.50 వేలు చెక్కు రూపంలోనూ, రూ.50 వేలు నగదు రూపంలో కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగుబంటి నాని, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నగదును అందిస్తున్న గోరంట్ల

చాగల్లు విద్యార్థులకు బంగారు పతకం

ప్రజాశక్తి - చాగల్లు

గత నెల 27 నుంచి 30వ తేదీ వరకు ఆగ్రాలో జరిగిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ టార్గెట్ బాల్ పోటీల్లో చాగల్లు విద్యార్థినులు ఆర్.నవ్య, ఇ.హారిక, జి.రోషిణి, శాంతి, డి.మౌనిక, దుర్గ పాల్గొని బంగారు పతకాన్ని సాధించారని పీడీ విజయలక్ష్మి తెలిపారు. విజేతలను హెచ్‌ఎం మోహన్ కృష్ణ, ఎస్ఎంసి ఛైర్మన్ గోపాలకృష్ణ, తల్లిదం డ్రులు, గ్రామస్తులు అభినందించారు. క్రీడాకారులను ఆర్థికంగా ప్రోత్సహిస్తే జాతీయ స్థాయిలో జరిగే సీనియర్ టార్గెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు సన్నద్ధం అవుతారని, అందుకు దాతలు ముందుకు రావాలని ఆమె కోరారు.

పతకాలతో క్రీడాకారులు

గిరిజన సాధికారతపై సదస్సు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక ఆర్ట్స్ కళాశాలలో 'గిరిజన వర్గాల సాధికారత: సమగ్ర విధానాల అన్వేషణ” అనే అంశంపై ఆన్‌లైన్ సదస్సు గురువారం జరిగింది. ఈ సందర్భంగా మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ విశ్వవిద్యాలయం(హైదరబాద్) రాజకీయశాస్త్ర విభాగం అధ్యాపకులు ప్రొఫెసర్ ఎ.నాగేశ్వరరావు మాట్లాడారు. షెడ్యూల్డ్ తెగలు, పివిటిజిఎస్ ఎదుర్కొంటున్న సామాజిక-ఆర్థిక సవాళ్లను, భూమి నుంచి వైదొలగడం, ఆర్థిక ప్రాధాన్యత లేమి, విద్య, ఆరోగ్య రంగాలలో అసమానతలు వంటి అంశాలపై వివరించారు. గిరిజన సంక్షేమం, స్థిరమైన అభివృద్ధి కోసం రాజ్యాంగపరమైన అంశాలు, సమగ్ర విధానాల ప్రాముఖ్యతను తెలిపారు. జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగాధిపతి డాక్టర్ బాబ్జీ పోతురాజు, రాజకీయశాస్త్ర అధ్యాపకులు, సామాజిక శాస్త్రాల విభాగాధిపతి డాక్టర్ కె.సీతామహాలక్ష్మి విద్యాపరమైన విలువ, ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫరా యాస్రూన్, సరోజ, రామారావు, రామకష్ణ, శంకరారావు, పద్మకుమారి ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణ

ప్రజాశక్తి - చాగల్లు, గోపాలపురం

మండలంలోని చంద్రవరం శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. గురువారం విద్యార్థులచే నీతి కథలు పుస్తకాలను చదివించినట్లు గ్రంథాలయాధికారి కె.సుమన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ కాసాని వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు నెక్కంటి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు. గోపాలపురం శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణలో భాగంగా 4వ రోజు విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ

చాగల్లులో మాట్లాడుతున్న సుమన్‌కుమార్

ఇచ్చినట్లు గ్రంథాలయ అధికారి సత్యనారాయణ తెలిపారు. కథలు, కథనాలు, జికె కరెంట్ అఫైర్స్‌పై స్కూలు రిసోర్స్‌పర్సన్స్ శిక్షణ ఇచ్చారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), రాజమహేంద్రవరం
E.A. 143/2024
E.P. 23/2020
O.S. 415/2020

Between:
Madda Devadas, S/o. Lakshmana Rao, D.No. 3-181, Spinning Mill Colony, Lalacheruvu, Rajamahendravaram Rural. *-పిటిషనర్/ క్లెయిమెంట్*
AND
1. Yadavalli Venkateswara Rao, S/o. Ranga Rao, R/o. Bolleddupalem, Korukonda Mandal. *-డి. హెచ్. ఆర్./రెస్పాండెంట్*
2. Nandikolla Veera Raju, S/o. Chandra Rao, Nidasanametta Village, Mandapeta Mandal. *-జె.డి. ఆర్/ 2వ రెస్పాండెంట్*

ప్రకటన

పై తెలిపిన పిటిషనర్ పై కోర్టులో క్లెయిమ్ పిటిషన్ దాఖలు చేసినారు. సదరు క్లెయిమ్ పిటిషన్‌లో రెండవ రెస్పాండెంట్ అయిన నందికొళ్ల వీర్రాజు గారికి శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియచేయునది ఏమనగా, **ది. 07-05-2025వ తేదీన** మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పై కోర్టులో **ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో సదరు పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును అని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

బి.వి.రమణారావు
న్యాయవాది, రాజమహేంద్రవరం

In The Court Of The Principal Civil Judge (Junior Division) Tanuku
O.S.No. 298/2024

Between:
Plaintiff: Puli Durga Prasad
Defendants: Gadi Subrahmanyam and another

వాది తరపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. గాది సుబ్రహ్మణ్యం,
S/o. సత్యనారాయణ, పురుషుడు, 36 సం॥లు, వ్యాపారం, D.No: 4-97/1, భట్లపాలెం గ్రామం, ఇందుపల్లి పంచాయితీ, అమలాపురం మండలం, Dr. B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం JCJC.
2. గాది శ్రీదేవి,
W/o. సుబ్రహ్మణ్యం, స్త్రీ, 33 సం॥లు, గృహిణి, D.No: 4-97/1, భట్లపాలెం గ్రామం, ఇందుపల్లి పంచాయితీ, అమలాపురం మండలం, Dr. B.R. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాదులు అయిన మీకు, పై నెంబరు దావా గ్రంధములో సమన్లు మరియు IA 2/2024 నందు నోటీసులు ఎన్నిసార్లు పంపించినమా, మీకు సదరు సమన్లు మరియు నోటీసులు అమలుకానందున శ్రీ కోర్టు వారి ఆదేశం ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీరు ఈ ప్రకటన తేది నుండి 30 రోజులలోగా మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుటహాజరై మీ తాలుకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసింది గాను అట్లు కాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

E.V.S. Prasad,
Tanuku — Advocate,
Dt: 30-04-2025 — Tanuku

CHANGE OF NAME

My Old name is DEEPAK MAKHIJA VARSHA. My New name and changed name is **VARSHA DARIRA** since today onwards, Iam calling as **VARSHA DARIRA.**

VARSHA DARIRA
D.No. 78-8-7, Beside e-Seva
Gandhipuram-2
Rajamahendravaram Urban
E.G.District, Pin: 533103

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
M.V.O.P No.491/2023

దూదేకుల.ఫక్రుద్దీన్‌సాహెబ్ వగైరా ...అర్జీదారులు
-V/s-
దూలి.అప్పారావు వగైరా ... రెస్పాండెంట్లు

3వ రెస్పాండెంటుకు నోటీసులు

3.వెంద్రపు.రామక్రిష్ణయ్య తండ్రి అబ్రహాం, టిప్పరు డ్రైవర్, బేరింగ్ నెం.ఎ.పి.05 టి.యాక్స్.9777, ఇంటి. నెం.11-64, రెండవవీధి, వేమగిరి, కడియం, తూర్పుగోదావరి జిల్లా. ఎ.పి.533003.

పై నంబరు M.V.O.P లో దూదేకుల సమీర్‌హమీద్ 27-4-2023 వతేదిన రోడ్డు ప్రమాదంలో చనిపోయినాడని అతనికి నష్టపరిహారం రూ.1,10,00,000/-లు, ఇందుపైన యం.వి.ఓ.పి కోర్టులో దాఖలు చేసిన రోజు నుండి 12% ప్రకారం వడ్డీ మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదారులు అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 12-5-2025 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు అర్జీ మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 12-5-2025

వి.నాగలక్ష్మిదేవి,
ఎ.శ్రీనివాసభట్,
అర్జీదారుల పరం అడ్వకేట్లు
కర్నూలు.

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 259/2021

Between:
Eddu Subbalaxmi ***...Petitioner***
AND
1. K.Shivananjappa Mahesh and Others ***...Respondents***
R-4: Eddu Satyavani, W/o. late Subbarao, D/o. Pothula Ramakrishna, Hindu, aged 32 years, Housewife, R/o. Adhivarapupeta, Ramachandrapuram Mandal, E.G.District (Proposed Respondent) ***...4th Respondent***

పై నెంబరు పిటిషన్‌లో 4వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 07-5-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి — **బి.ప్రభాకరరావు**
01-5-2025 — అడ్వకేట్, రాజమండ్రి
సెల్:9440916878

In the Court of VII Addl. District Court, Peddapuram
O.S. 95/2016

Between:
Atla Saibabu and Others **-వాదులు**
Vs
Yarlagadda Sridhar and Others **-ప్రతివాదులు**

నోటీసు

To:
Yarlagadda Sravani, W/o. Veerraju, D.No. 2-111, Rayabupalapatnam, Peddapuram Mandal.

పై నెంబరు దావాలో మీరు 6వ ప్రతివాదై ఉన్నారు. మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినప్పటికి మీరు ఉద్దేశ్యపూర్వకముగా సదరు సమన్లు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున కోర్టు వారి ఆదేశం ప్రకారము మీకు తెలియచేయునది ఏమనగా, పై నెంబరు దావా **ది. 05-5-2025వ తేదీన వాయిదా ఉన్నది. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.

K.V.RAYUDU
Advocate, Peddapuram
Cell: 92471 24466

మహారాజశ్రీ 9వ అదనపు జిల్లా కోర్టు మరియు ఫ్యామిలీ కోర్టులో, రాజమహేంద్రవరం
G.O.P. 37/2025
(In the matter of minor by name Yerra Eesha Sahasra, D/o. Yerra Komala Kalyan Raman, born on 11 October, 2020, Hindu, now aged about 4 1/2 years)

బిట్వీన్:
యర్రా కోమల కళ్యాణ్ రామన్ **-పిటిషనర్**
మరియు
1) యర్రా దుర్గా శ్రీ దివ్య అనే పప్పుల దుర్గా శ్రీ దివ్య
2) పప్పుల వీరభద్రరావు
3) పప్పుల లక్ష్మి సరస్వతి ***-రెస్పాండెంట్లు 1 టు 3***

జనరల్ నోటీసు

పై నెంబరు గల పిటిషన్‌లో పిటిషనరు అయిన యర్రా కోమల కళ్యాణ్ రామన్ తన మైనరు కుమార్తె అయిన యర్రా ఈషా సహస్రను అతని కస్టడీకి అప్పగించమని కోరుతూ రెస్పాండెంట్స్ అయిన 1) యర్రా దుర్గా శ్రీ దివ్య అనే పప్పుల దుర్గా శ్రీ దివ్య, 2) పప్పుల వీరభద్రరావు, 3) పప్పుల లక్ష్మి సరస్వతి (పిటిషనర్ యొక్క భార్య మరియు అత్తమామలు) వార్లపై పైన తెలిపిన కోర్టులో గార్డియన్ ఓ.పి. పిటిషన్‌ను దాఖలు చేసియున్నారు. ఈ పిటిషన్ **ది. 23-5-2025వ తేదీకి వాయిదా అయి వున్నది.** కావున సదరు విషయమును ఈ పేపరు ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయడమైనది. ఈ కేసులో ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల వాయిదా తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకోవలెను.

S.N.MURTHY, Advocate
Rajamahendravaram, Cell: 9848357555

ప్రకటన
మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A. No. 379/2025
O.S. No. 70/2023

మధ్య:
బొక్కా నాగమణి ***-వాది***
మరియు
టు:
వనుము లక్ష్మి ప్రసన్న, భర్త: రవికుమార్, సంఘంపాలెం, కొత్తపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ***-2వ ప్రతివాది***

ఈ దావాలోని షెడ్యూలు ఆస్తులు భాగ పంపిణీ కొరకు పై కోర్టులో వాది దాఖలు చేసినాడు. ప్రతివాదికి సమన్లు అందించు నిమిత్తం అనేకసార్లు ప్రయత్నములు జరిగినను కోర్టు వారు పంపిన సమన్లు 2వ ప్రతివాది తీసుకోకుండా కాలయాపన చేయుట వలన 2వ ప్రతివాది ఆక్షేపణ నిమిత్తం **ది. 18-6-2025వ తేదీకి వాయిదా వేసినారు.** గాన, ఆక్షేపణలున్న ఎడల పై వాయిదా రోజు పై కోర్టులో **ఉదయం 10.30 గం॥లకు** స్వయముగా గాని, అడ్వకేటు వారి ద్వారా గాని హాజరు కావలెను. అలా హాజరు కాని ఎడల వాయిదా రోజు కోర్టు వారు ఎక్సుపార్టీగా తీర్మానించెదరని తెలియజేయడమైనది.

సంసాని శ్రీనివాసరావు
అమలాపురం — వాది తరపున అడ్వకేటు
01-5-2025 — అమలాపురం, సెల్:8121316117

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కొత్తపేట
O.S. 11/2023

Between:
కొవ్వూరి వీర్రెడ్డి, వగైరా **-వాదులు**
మరియు
కొవ్వూరి సుబ్బిరెడ్డి, వగైరా **-ప్రతివాదులు**

To:
D-6: కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, S/o. వెంకటరెడ్డి, వయస్సు 44, హిందూ, వ్యాపారం, డో.నెం. 1-73/6, తాతారెడ్డి వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.
D-8: కొవ్వూరి ఈశ్వరరెడ్డి, S/o. సుబ్బిరెడ్డి, వయస్సు 56, హిందూ, వ్యాపారం, డో.నెం. 73-7-06/2, నారాయణపురం, రాజమహేంద్రవరం
D-9: మల్లిడి మంగా లక్ష్మి, W/o. వీర రాఘవరెడ్డి, హిందూ, గృహిణి, డో.నెం. 4-81, రాయవరం గ్రామం.
D-10: సత్తి వరలక్ష్మి, W/o. సత్యనారాయణరెడ్డి, అంకాలమ్మ, వయస్సు 50, హిందూ, గృహిణి, అంకాలమ్మ గుడి వద్ద, వై.ఎస్.ఆర్. వీధి, రావులపాలెం గ్రామం, రావులపాలెం మండలం.

నోటీసు

మీకు పై గ్రంధములో ఎన్ని పర్యాయములు సమను పంపినప్పటికీ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ద్వారా మీకు నోటీసు అమలుకు ఆర్డరు వేసినారు. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 19-06-2025వ తారీఖున ఉదయం గం॥ 10.30 నిమిషములకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను తెలుపుకోవలసినది. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానము చేయబడును అని తెలియచేయడమైనది.

T.M.K.SARMA, Advocate
Kothapeta, Cell: 9849564708